అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 13 ఆగష్టు 2025 పేజీలు : 04

ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

- రైతుల పక్షపాతి చంద్రబాబు
- రైతులు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం
- రైతులు ట్రాక్టర్లతో ప్రభుత్వానికి కృతజ్ఞతా ర్యాలీ చేపట్టారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే , మాజీమంత్రి

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

కొత్త చెరువు: ఆగష్టు 12 ప్రభాతవార్త

ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ లో వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీకి సుమారు వందలాది మంది రైతులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ఈ ర్యాలీ గణేష్ సర్కిల్ నుంచి, జానకంపల్లి, బుక్కపట్నం, మీదుగా ,కొత్త చెరువు వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ,2,342.92 కోట్లు రైతు ఖాతాకు మంజూరు చేసామని తెలిపారు.సత్యసాయి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,65,040 రైతులకు రూ.180 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందజేసినట్లు వెల్లడించారు.ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞత చెప్పాలని కోరారు. కూటమి .సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు భందవు డు గా రైతుల మదిలో నిలిచిపోయారని కొనియాడారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ పడిన ధాన్యం కొనుగోలు బకాయి నిధులు 1600 కోట్లు కూటమి ప్రభుత్వం రైతులకు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 26 కోట్లతో 610 సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని అంతేకాకుండా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ శతజయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన వెంటనే ప్రభుత్వం బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే పలి సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి అభివృద్ధికి జాయ్ లూకాస్ ప్రతినిధులు కోటి 20 లక్షలు సీఎస్ఆర్ నిధులు ఇచ్చారని వారికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ,నా తరఫున వారికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ. రాయలసీమ అభివృద్ధికి స్వర్గీయ నందమూరి తారక రామారావు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు తీసుకొచ్చారని ఎన్టీఆర్ ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో కృష్ణా జలాలు రాయలసీమ ప్రాంతానికి వచ్చాయని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో 2400 కోట్లు పంట నష్ట పరిహారం మంజూరు చేస్తే అందులో రూ.1620 కోట్లు ఉమ్మడి అనంతరం జిల్లాకు మంజూరైనట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. . నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించాలనే ఉద్దేశంతో 425 కోట్లతో లైనింగ్ పనులను ప్రభుత్వం చేపట్టిందని మూడేళ్లలో అన్ని చెరువులను నింపుతామని తెలిపారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసుకుంటూ గ్రామాల అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అదేవిధంగా టిడిపి కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గంలో 500 మంది కార్యకర్తలకు పలు రకాలుగా పదవులు రేషన్ షాప్ డీలర్లు యానిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సింగల్ విండ్ అధ్యక్షులు డైరెక్టర్లు పదవులు ఇచ్చి న్యాయం చేసామన్నారు. కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు ఇస్తామని తెలిపారు పార్టీకి పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని హెచ్చరించారు. కూటమి పార్టీలో బిజెపి జనసేన టిడిపి కలసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకునే విధంగా క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కూటమి పార్టీల సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు టీడీపీ సీనియర్ నాయకులు పుట్టపర్తి కన్వీనర్ రామాంజనేయులు టిడిపి మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ ,మల్లిరెడ్డి , విజయ్ కుమార్ , జయచంద్ర శివశంకర్,గోపాల్ రెడ్డి ,కూటమిపార్టీకి చెందిన సింగల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దొంగ ఓట్లు.. దొంగ నోట్లతోనే ఎన్డీయే ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోంది

- వ్యవస్థలను గుప్పెంట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్న మోడీ
- అమరావతి పేరుతో అప్పులు తెస్తున్న చంద్రబాబు
- అనంతపురం జిల్లా సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మహాసభలో మాట్లాడుతున్న నాయకులు, హాజరైన కార్యకర్తలు, ప్రజలు

అనంతపురం, ఆగష్టు 12, (ప్రభాతవార్త బ్యూరో)

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షయత జరిగాయి.సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఎలక్షన్ బూతుల్లో రిగ్గింగ్ జరిపే వాళ్ళని ఇప్పుడు ఓటరు జాబితాలోనే పేర్లు లేకుండా చేయడం చేస్తున్నారని గుర్తు చేశారు. బీహార్లో 65 లక్షల ఓట్లు గల్లంతయితే దీనిపై పార్లమెంటు స్తంభింప చేస్తూ ఉంటే మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులో మహదేవపుర లోక్సభ నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి , ఐటి , ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చంద్రబాబు సర్కార్ తో ప్రజలకు ఒరిగిందేమిటి? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు. 164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు. అమరావతి పేరుతో వేల కోట్లు అప్పు చేసి తీసుకువచ్చి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు . 151 సీట్లు కలిగిన జగన్ కనీసం నెల నెల బటన్ నొక్కి జనానికి డబ్బు పంచాడని, చంద్రబాబు అలాంటిది ఏమీ చేయడం లేదని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీకి డబ్బులు తీసుకురాని చంద్రబాబు మోడీకి వంత పాడుతున్నాడని ఆరోపించారు . రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మి గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెబుతున్న చంద్రబాబు ఆ డబ్బులు బయటకు తీసి ప్రజలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష 75 వేల కోట్లు అప్పు తెచ్చారని గతంలో జగన్ అప్పు తెస్తే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని ఎద్దేవా చేసిన చంద్రబాబు అంతకుమించి పోయాడని మండిపడ్డారు. అనంతపురం ఎమ్మెల్యే కబ్జాలపై కూటమి ప్రభుత్వం నోరు మెదపదేంటి? ఏ కార్యాలయంలోకి వెళ్లిన లంచం ఇవ్వనిదే పని జరగడం లేదని అనంతపురం ఎమ్మెల్యే లాంటి వాళ్లు భూకబ్జాలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నిలదీశారు . అనంతపురం నగరంలో లేఅవుట్లు, షాపింగ్ మాల్స్, సైకిల్ స్టాండ్ యు చివరికి చికెన్ సెంటర్ వాళ్ళతో బెదిరింపులకు పాల్పడి గొంతు పట్టుకుని కొట్టుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు ఇలాంటి ఎమ్మెల్యేలపై ప్రభుత్వం తరఫున పార్టీ తరఫున విచారణ చేపట్టాలని చంద్రబాబుకు సూచించారు అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ఎర్రజెండా ఉంటుందని

మిగతా 3లో...

రాష్ట్ర మాంసాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రకాష్‌నాయుడు

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురికి దక్కిన కార్పోరేషన్ చైర్మన్ పదవులు

ప్రకాష్‌నాయుడు

హరికృష్ణరావ్

స్వప్న

అనంతపురం, ఆగష్టు 12 ప్రభాతవార్తబ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు టిడిపి కార్యకర్తలకు, నాయకులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు దక్కాయి. రాష్ట్రంలో 31 చైర్మన్ పోస్టులను నామినేట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. అందులో అనంతపురం జిల్లాకు చెందిన చంద్రదండు తరుపున పార్టీ కార్యక్రమలు విస్తృతంగా చేపట్టిన ప్రకాష్‌నాయుడును రాష్ట్ర మాంసాభివృద్ధి చైర్మన్‌గా నామినేట్ చేయడం గమనార్హం. గతంలో కూడా రాష్ట్ర మాంసాభివృద్ధి చైర్మన్‌గా ప్రకాష్‌నాయుడు పని చేశారు. ఇదే విధంగా తాడిపత్రికి చెందిన హరికృష్ణరావ్ హనుమంతకరికి ఆంధ్రప్రదేశ్ అరెకటిక, కటిక, అరె, సూర్యవంశ సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర చైర్మన్‌గా నియమితులయ్యారు. అదే విధంగా మడకశిర నియోజకవర్గానికి చెందిన లక్ష్మినారాయణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచెటిగ వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ అభివృద్ధి సంఘం చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన నారాయణస్వామిని ఆంధ్రప్రదేశ్ వికలాంగుల, వృద్ధపౌరుల సహాయ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. పెనుకొండ నియోజకవర్గానికి చెందిన ఆర్.వెంకటరమణప్పను ఆంధ్రప్రదేశ్ సగర, ఉప్పర సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించారు. అదే విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన స్వప్నను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగ బలిజ సంక్షేమ అభివృద్ధి సంఘం అధ్యక్షులుగా నియమించారు. ఈ విధంగా పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులకు కార్పోరేషన్ పదవులు దక్కాయి.

ఢిల్లీ పర్యటనలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

న- ఆర్డిటి సమస్యపై జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

- రాయదుర్గంతుంకూరు రైల్వే లైన్, కళ్యాణదుర్గంలో పరిశ్రమ ఏర్పాటుపై చర్చలు

ఢిల్లీలో రైల్వే సహాయ మంత్రి సోమన్నను సన్మానిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు , సురేంద్రబాబును సన్మానిస్తున్న రైల్వే సహాయ మంత్రి సోమన్న,ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగష్టు 12 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే గత రెండు రోజులుగా ఢిల్లీ పర్యటనలు జిల్లా ఎంపీలు మంత్రులతో కలిసి పర్యటించారు. అనంతపురం జిల్లాలో స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సమస్యపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించేందుకు వెళ్లిన జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి తాను సైతం అంటూ ఢిల్లీ పర్యటనలో పాల్గొన్నారు. అందరి కృషి ఫలితంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆర్ డి టి సంస్థకు ఎన్ సి ఆర్ ఏ వార్త వెలువడటంతో జిల్లాలో చర్చనీయాంశం అయింది. ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ 200 చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు దళిత వర్గాలు పెద్ద ఎత్తున ఆందోళనలు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ పెద్దలు సానుకూలంగా స్పందించడం పట్ల హర్షతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో కరువు నివారణలోను, పేదరిక నిర్మూలనలో విశేషంగా కృషి చేసిన ఆర్డిటి అనంతపురం జిల్లాలోని కొనసాగుతుందని ఇతర దేశాలకు తరలి వెళ్లే అవకాశం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీ పర్యటనలో పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్ డి టి సంస్థకు బాసటగా నిలవడం పట్ల నియోజకవర్గంలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను చాలువతో సన్మానించి రాయదుర్గం, కళ్యాణదుర్గం మీదువ కర్ణాటకలోని తుంకూరు వరకు నిర్మాణంలో ఉన్న రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖామంత్రి కుమారస్వామిని కలిసిన సందర్భంలో కళ్యాణదుర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని విన్నవించినట్లు తెలుస్తోంది. అనంతపురం కరువు జిల్లాలో మారుమూలగా ఉన్న కళ్యాణదుర్గంలో విద్యావంతులైన యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏపీఐఐసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు సాగుతున్న ప్రయత్నానికి కేంద్రం కూడా సహాయ సహకారాలను అందచేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అభివృద్ధి సాధించడంలో ప్రత్యేక చొరవ ఉన్న నాయకుడుగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మంచి అభిప్రాయం కలిగి ఉండడం విశేషం. ఈ నేపథ్యంలో కరువు ప్రాంతంలో ఆర్డిటి సంస్థ సాగిస్తున్న అభివృద్ధిని కొనసాగించేందుకు తాను సైతం అంటూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి చేసిన ప్రయత్నం సఫలీకృతం కావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారెంటీపై...ఊరూరా ఉషశ్రీ ఫైర్

- పులివెందుల ఎన్నికలు చూస్తుంటే...అరాచక పాలన గుర్తొస్తోంది
- పెనుకొండ ప్రాంతంలో పరిశ్రమలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు
- గోరంట్ల మండలంలోని ఆరు పంచాయతీల్లో...బాబు షూరిటీ మోసం గ్యారెంటీ
- బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు హామీ ఏమైంది...లీ కాల్ చంద్రబాబు
- పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్‌ను గజమాలతో సన్మానించిన మండల కన్వీనర్ వెంకటేష్

మాజీ మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న మండల కన్వీనర్,క్యూఆర్ కోడ్‌ను ప్రజలకు వివరిస్తున్న ఉషశ్రీచరణ్

గోరంట్ల, ఆగష్టు 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జరిపిన 14 నెలల పాలన మోసపూరితంగానే సాగుతోందని మేనిఫెస్టో హామీలను అమలు పరచడంలో విఫలమైందని వైకాపా జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రీ కాల్ చంద్రబాబు పేరుతో ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరిచే విధంగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటూ మంగళవారం గోరంట్ల మండలంలోని ఆరు పంచాయతీ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి, మాజీ అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి పాలసముద్రం ఫక్రుద్దీన్, ఎంపిపి ప్రమీలమూర్తి, బూదిలి శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచు రాజారెడ్డి, గంగిరెడ్డి, హేమసుందర్‌రెడ్డి, అంజన్‌రెడ్డి తదితరులు ఆమె వెంట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో బూదిలి, మల్లాపల్లి, గౌనివారిపల్లి, మలసముద్రం, కొండాపురం పంచాయతీల్లోని చలమయ్యగారిపల్లి మరియు గోరంట్ల మేజర్ పంచాయితీలలో మంగళవారం "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించి గోరంట్ల మండల వైకాపా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రీ కాలింగ్ మేనిఫెస్టోను గ్రామస్థాయిలో వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ గడపగడపకూ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క హామీను కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. ఇక పులివెందులలో జెడ్‌పిటిసి ఉప ఎన్నికలు చూస్తుంటే రాష్ట్రంలో అరాచక పాలనలకు తెరలేపిస్తూ, ఓటర్లను ఇంటిలో నుండి బయటకు రానివ్వకుండా దౌర్జన్యాలకు పాల్పడుతూ టిడిపి గుండాలకు మద్దతుగా పోలీసులు అండగా వుండడం సిగ్గుచేటుగా వుందన్నారు, ప్రజాస్వామ్యబద్ధంలో ఇలాంటి నీచమైన ఎన్నికలు ఎప్పుడు జరగలేదన్నారు. మంత్రి సవిత తన అనుచర వర్గంతో పరిశ్రమలపై దాడులు చేస్తుంటే, చర్యలు తీసుకొని నాథులే లేరన్నారు. ఎన్నికల ముందు 50 సంవత్సరాలు దాటిన బిసిలకు పింఛన్ ఇస్తామని చెప్పి, ఏడాదిన్నర గడిచినా ఆ హామీ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఎప్పుడూ మోసపూరితమైన హామీలను ఇచ్చి బిసిలను తీవ్రంగా అన్యాయం చేయడానికి చంద్రబాబు వున్నాడని మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్ప, అంగడి నారాయణరెడ్డి, గుడిసె నాగరాజు, వానవోలు రాఘవేంద్ర, నీలే రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని సబ్సిడీ రుణాల ప్రక్రియ...!

- ఎస్సీ, బీసీ కార్పొరేషన్లలో దరఖాస్తుల గడువు ముగిసింది
- మైనార్టీలో ఇంకా కొనసాగుతున్న వైనం
- స్పష్టతలేక అయోమయానికి గురవుతున్న దరఖాస్తుదారులు
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 12 ప్రభాతవార్త

నెలలు తరబడి సబ్సిడీ రుణాల ప్రక్రియ ముందుకుసాగడం లేదు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్లలో దరఖాస్తుల స్వీకరణ గడువు ఎప్పుడో ముగిసింది. ఇక మైనార్టీ కార్పొరేషన్‌లో మాత్రం ఏప్రిల్ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతూనేవుంది. దీంతో దరఖాస్తుదారులకు స్పష్టతలేకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయం రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం ఎస్సీ కార్పొరేషన్‌లో 1427 సబ్సిడీ రుణాలకు ఏప్రిల్ 10వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా...మొత్తం 9626 దరఖాస్తులు వచ్చాయి. అదే విధంగా బీసీ కార్పొరేషనర్‌లో 4699 సబ్సిడీ రుణాలకు జనవరి 8 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా...మొత్తం40,462 దరఖాస్తులు వచ్చాయి. అలాగే మైనార్టీ కార్పొరేషన్‌లో 2412 సబ్సిడీ రుణాలకు ఏప్రిల్ 25వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగష్టు 12వ తేదీ నాటికి 3336 దరఖాస్తులు వచ్చాయి. అయితే మొదట బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి రాష్ట్ర ఉన్నతాధికారులు రెండు సార్లు



షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆ షెడ్యూల్ ప్రకారంగా ఆ ప్రక్రియ ఏప్రిల్ 20వ తేదీ నాటికి పూర్తి కావాల్సివుంది. కానీ అప్పుడే పలు దరఖాస్తులు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, బ్యాంకుల స్థాయిలో నిలిచిపోయాయి. ఇక అప్పటి నుండి ఆ ప్రక్రియ ముందుకుసాగడం లేదు. అదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తు ప్రక్రియ మే 10వ తేదీ వరకు గడువు ఉన్నప్

బిజెపి అధ్యక్షున్ని కలిసిన చలపతి

హిందూపురం ఆగస్టు 12 ప్రభాతవార్త



మాధవ్‌ను సత్కరిస్తున్న చలపతి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను హిందూపురానికి చెందిన ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కే వెంకటాచలపతి మంగళవారం కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపడానికి "సారథ్యం" అనే కార్యక్రమం తో కార్యకర్తల వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని పార్టీ స్థితి గతులు తెలుసుకొని కార్యకర్తలతో నేరుగా కలుసుకునేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో మాధవ్ ను చలపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా హిందూపురంలో రాజకీయ అంశాలను పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి వివరించినట్లు చలపతి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

హత్య అని కుటుంబ సభ్యులు ఆరోపణ

పోలీసు పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు

రాయదుర్గం ఆగస్టు 12 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం కర్సూరయ్య దొడ్డి సిరిగేదొడ్డి మధ్యలో ఉన్న బంజేయ నగర్ వాసి బోయ కైలాష్ గత మూడు రోజులు క్రితం అదృశ్యమై మంగళవారం శవమై కనిపించా డు రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామం విప్రా మలై నరసింహస్వామి దేవాలయం వెనుక భాగాన అడవిలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా కనిపించాడు ఈ విషయం స్థానికులు కుటుంబ సభ్యులు పోలీసులు సమాచారం అందించగా ఎస్సై ప్రసాదు ఆధ్వర్యంలో పోలీసులు శవాన్ని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు యువకుడు గుమ్మగట్ట మండలం కర్సూరయ్య దొడ్డి గ్రామానికి చెందిన కైలాష్ (17) గా గుర్తించారు కైలాస తల్లిదండ్రులు కర్ణాటకలోని చెలికేట్ తాలూకా కాలువళిక గ్రామానికి చెందిన నాగరాజు ఓంకార్ అమ్మకు మూడవ సంతానం కైలాస్ కన్నా ముందు ఒక కొడుకు కూతురు ఉన్నారు ఓంకా రామ్మ 15 సంవత్సరాల క్రితమే భర్త నాగరాజు చేతిలో హత్యకు గురైంది దీంతో ఓంకారమ్మ తల్లిదండ్రులు ముగ్గురు ముగ్గురు పిల్లలను రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం కర్సూరి రెడ్డి సమీపంలోని బంజయ నగర్ కు తీసుకొచ్చారు అప్పటినుంచి వాళ్ళని వాళ్ళతోనే పెరిగి పెద్దవారయ్యారు కైలాస అక్క కు వివాహం జరిపించారు ఇద్దరు అన్నదమ్ములు రాయదుర్గం పట్టణంలో బట్టల షాపుల్లో విడివిడిగా పనిచేస్తున్నారు ఈ నేపథ్యంలోనే శనివారం దైవదర్శనానికంటూ ఇద్దరు అన్నదమ్ములు నరసింహస్వామి దేవాలయానికి వచ్చి దేవుని దర్శించుకుని తిరిగి రాయదుర్గం పట్టణానికి చేరుకున్నారు అనంతరం తన మిత్రుడితో మోటార్ వాహన మోటార్ బైక్ ఎక్కించుకొని ఆధార్ కార్డు తీసుకొస్తానని బైక్ ఇప్పించుకొని మూడున్నర గంటల సమయంలో వెళ్లిపోయినట్లు షాప్ యజమాని తెలిపారు దీంతో గుడి వద్ద బైకు వదిలే గుడి వెనక భాగాన ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తుందన్నారు అయితే కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకునే అంత పెరిక వాడు కాదని కచ్చితంగా హత్య చేసినట్లు మోటార్ బైకు ఇచ్చిన యువకున్నే విచారిస్తే అంతా బయటపడతాదని ఆరోపించారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు అనుమానం ఉన్నఇద్దరు యువకుల్ని విచారిస్తున్నట్లు తెలిసింది

మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

బ్రహ్మసముద్రం ఆగస్టు 12 ప్రభాతవార్త

ర్యాలీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రము లోని హర్‌ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సూచనలు మేరకు హర్ గర్ తిరాంగ యాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కళ్యాణదుర్గం పార్ల మెంటు ఇన్ ఛార్జ్ GNS లలిత్ కుమార్ ,కళ్యాణదుర్గం ఇంఛార్జి ముప్పూరీ దేవరాజ్ ,ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మండల శాంతకుమార్,సీనియర్ నాయకులు చక్కా సుబ్రమణ్యం కిసాన్ మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాల బండ్ల ఆంజనేయులు బ్రాహ్మ సముద్రం మండల అధ్యక్షుడు గుడిసె పాతన్నా, మండల అధికారి ప్రతినిధి రామదాసు నాగరాజు, అంజి,మంజు, ఎర్రిస్వామి, అలాగే మండల S I నరేంద్ర కుమార్,MRO మేడం సుమతి, మండల వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజేష్ ,MEO ఓబులపతి,హెల్త్ సూపర్ వైజర్ రామా లక్ష్మమ్మ , మిగిలిన అన్ని శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగు మాత్రల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త

విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగు మాత్రలను పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత గారు మాట్లాడుతూ.19 సంవత్సరాల లోపుఉన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆల్బండోజల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. తద్వారా తమ శరీరంలో ఉన్న నులిపురుగులు నిర్మూలనకు ఈమాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ మోనిక, మహిళా సాధికారిక విభాగం కన్వీనర్, జోష్ణ, సభ్యులు రుక్మిణి బాయ్ ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్,రవిశంకర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఆర్ఎంపి క్లినిక్ సీజ్

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని కంచిసముద్రం రహదారిలో ఎలాంటి అనుమతులు లేని ఓ ఆర్ఎంపి క్లినిక్‌ను డిఎంఅండ్‌హెచ్ఓ ఫైరోజ్‌బేగం మంగళవారం సీజ్ చేశారు. ఇటీవల ఆర్ఎంపి క్లినిక్‌పై పలువురు డిఎంఅండ్‌హెచ్ఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం లేపాక్షికి విచ్చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ స్థానిక వైద్యాధికారులతో నేరుగా ఆర్ఎంపి క్లినిక్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిఎంఅండ్‌హెచ్ఓ ప్రైవేట్ క్లినిక్ యజమానురాలిని ఆదేశించారు. ఆమె ఎలాంటి ధ్రువపత్రాలు అందచేయకపోవడంతో క్లినిక్‌ను సీజ్ చేయాలని స్థానిక వైద్యాధికారులను ఆదేశించారు. దీంతో వైద్యాధికారి వెంకటచిరంజీవి, ఎంపిహెచ్ఇఒ సుబ్రహ్మణ్యంలు ఆర్ఎంపి క్లినిక్‌ను సీజ్ చేశారు.

క్లినిక్‌ను సీజ్ చేయాలని వైద్యాధికారిని ఆదేశిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ

విద్యుత్ వినియోగదారుల సదస్సుకు 17 ఫిర్యాదులు

హిందూపురం ఆగస్టు 12 ప్రభాతవార్త

సదస్సులో అధికారులు

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఆ శాఖ డివిజన్ కార్యాలయ ఆవరణలో మంగళవారం డివిజన్ స్థాయి సదస్సు నిర్వహించారు. ఆ శాఖ స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, ఇండిపెండెంట్ మెంబర్ విజయలక్ష్మి నేతృత్వం వహించారు. వినియోగదారుల నుంచి 17 రకాల వ్రాత పూర్వక సమస్యలు వచ్చాయని అధికారులు తెలిపినారు. ఆ సమస్యలను 2 నెలల లోపు పరిష్కరిస్తామని రసీదు పూర్వక హామీ ఇచ్చినారు. ఈ సదస్సులో ఎ ఒ ఫైనాన్స్, సబ్ డివిజన్, అధికారులు, అకౌంట్ అధికారులు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

హిందూపురం టౌన్ ఆగస్టు 12 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం హిందూపురం ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని లేనిపక్షంలో అయ్యారు ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల డి,ఏలను వెంటనే విడుదల చేయాలని నాలుగు సంవత్సరాలుగా అన్ని కేటగిరీలలో పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలిసబ్, రవికుమార్, రంగనాథ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

14 న ఎమ్మెల్యే బాలకృష్ణ రాక

హిందూపురం టౌన్ ఆగస్టు 12 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండు రోజుల నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఈనెల 14న హిందూపురం రానున్నారు.గురువారం ఎం,జె,పి గురుకుల పాఠశాలలో కొత్తగా నిర్మించిన ల్యాబ్లు, విద్యార్థుల వసతి గృహాలను ప్రారంభిస్తారు, అనంతరం హిందూపురం మండలం పూలు కుంట గ్రామంలో సూర్య ఘర్ పథకం ప్రారంభిస్తారు, అనంతరం హిందూపురం పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించారు, మధ్యాహ్నం ఎమ్మెల్యే నివాసంలో హెచ్,ఎన్,ఎస్,ఎస్ అధికారులు ఇంజనీర్లతో సమీక్ష సమావేశం, సూరప్ప కథ సుందరీ కరణపై జిల్లా ఫారెస్ట్ అధికారులతో సమీక్ష, రెవెన్యూ అధికారులతో సమీక్ష ఉంటుంది. రెండవ రోజు శుక్రవారం ఎంజీఎం క్రీడా మైదానంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మహిళలకు ఉచితఆర్టీసీబస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

నులిపురుగుల మాత్రల పంపిణీ

కుందుర్పి(కళ్యాణదుర్గం), ఆగస్టు 12, ప్రభాతవార్త

విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కుందుర్పి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు జిల్లా లెప్రసి ట్యూబర్ క్యూలాసిస్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలకు కొకసారి ఈ మాత్రలు ఇవ్వడం ద్వారా 1 నుంచి 19 సంవత్సరాల పిల్లల్లో మట్టి ద్వారా వ్యాపించే నులి పురుగుల సంక్రమణను నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం కుందుర్పి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. పలు రికార్డులను పరిశీలిం చి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణంలో నెలకొన్న అపరిశుభ్రత గూర్చి విలేకరులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తరుణ్ సాయి, పాఠశాల సిబ్బంది , తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న దృశ్యం

ఢిల్లీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్పంచు భరత్

గుత్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త

వెంగన్నపల్లి సర్పంచు పి.భరత్

దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 15న జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గుత్తి మండలం వెంగన్నపల్లి గ్రామ సర్పంచు పి.భరత్‌కు ప్రధానమంత్రి కార్యాలయం నుండి ఆహ్వానం అందింది. రాష్ట్రవ్యాప్తంగా పదిమంది గ్రామ సర్పంచులకు ఆహ్వానం అందగా, ఇందులో జిల్లా నుండి గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం వెంగన్నపల్లి సర్పంచుకు ఈ ఆహ్వానం అందడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల విడుదల వినియోగంలో సర్పంచుల ప్రతిభ గుర్తించి కేంద్రం వారికి ఆహ్వానాలు పంపింది. సర్పంచు తన కుటుంబీకులతో సహా ఢిల్లీ వెళ్లేందుకై బెంగళూరు నుండి విమానయాన సౌకర్యాలను కల్పించింది.

విఆర్ కు పట్నం ఎస్సై రాజశేఖర్

పుట్టపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త

పట్నం ఎస్ఐ రాజశేఖర్‌ని విఆర్‌కు పంపుతూ జిల్లాఎస్పీ వి.రత్న మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. పట్నంఎస్ఐపై వచ్చినఆరోపణలపై సమగ్రమైన విచారణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విచారణ అనంతరం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

లేపాక్షిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

-ర్యాలీలో భారీ జాతీయ జెండా ప్రదర్శన

భారీ జాతీయ పతాకంతో ప్రదర్శనగావిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలకేంద్రమైన లేపాక్షిలో బిజెపిరాష్ట్రశాఖ పిలుపుమేరకు మంగళవారం హర్‌ఘర్‌తిరంగా ర్యాలీని బిజెపిమండలకన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. లేపాక్షి ఓరియంటల్ పాఠశాల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 600 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, సీనియర్ నాయకులు ఆదిమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్రలు మాట్లాడుతూ ఆజాదిక అమృత్ మహోత్సవ్, స్వాతంత్ర సేవ వారోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఈ ర్యాలీలు నిర్వహించడం విశేషమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందాలన్నదే ప్రధాని నరేంద్రమోడి ధ్యేయమన్నారు. లేపాక్షిలో జరిగిన ర్యాలీలో విద్యార్థులు భారత మాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బద్రి, గోవిందరెడ్డి, దత్తురెడ్డి, రాజు, శేఖర్, నీరుగంటి ఆంజనేయులు, అవినాష్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, రాజు, రవిశంకర్, అరవిందతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోడిపల్లిలో రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జ్ దీపిక

మండలంలోని కోడిపల్లి గ్రామంలో మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా కొనసాగుతోందన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. వైకాపా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రస్తుతం ప్రజలు జగన్ పాలన కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. నేడు టిడిపి నాయకులు వైకాపా నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు ధోరణిలో వున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపి పార్టీకి బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా... యూరియా, ఎరువులు వాడాలి

- రైతులు వ్యవసాయ పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలి - హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కృష్ణయ్య

గోరంట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

రైతులు వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కృష్ణయ్య తెలిపారు, ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల మండలంలోని గంగంపల్లి పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గోపిదేవరవల్లి గ్రామంలో రైతు సేవాకేంద్రాల పరిధిలో హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కృష్ణయ్య, మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్‌లో ఇ-పంట ద్వారా పంట వేసిన ప్రతి రైతు సర్వే నెంబర్‌ను నమోదు చేయించుకోవాలని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా యూరియా ఎరువుల వాడకం, కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకంలో నగదు జమకాని రైతులు రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని, 1బికి ఆధార్ తప్పుగా లింక్ అయితే విఆర్ఓను కలిసి కరెక్షన్ చేసుకోవాలన్నారు. మండలంలో ఎన్‌పిసిఐ లింక్ లేని రైతులు 303 మంది వున్నారని, వీరు బ్యాంకులో ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలన్నారు. యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ స్ప్రేయర్, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గోరంట్ల మండలంలోని రైతు సేవాకేంద్రం సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు. అనంతరం ఎరువుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎరువులను ప్రభుత్వం కేటాయించిన ధరల మేరకు విక్రయాలు చేయాలన్నారు. అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు రికార్డులు, బిల్ పుస్తకాలు నిర్వహించాలని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలను, పురుగు మందులను రైతులకు అందించాలన్నారు. అనంతరం ఎరువుల దుకాణాలను సందర్శించి తనిఖీలు చేశారు.

పాలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

కుందుర్పి టిడిపి టౌన్ కన్వీనర్ గా రంగనాథ్

కుందుర్పి(కళ్యాణదుర్గం) ఆగస్టు 12 ప్రభాతవార్త :

కుందుర్పి టిడిపి టౌన్ కన్వీనర్ రంగనాథ్

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి టౌన్ టిడిపి కన్వీనర్ గా రంగనాథ్ ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి రంగనాథ్ చేసిన సేవలను గుర్తించి మూడోసారి కన్వీనర్ గా ఎన్నుకోవడం హర్షనీయమని మండల కన్వీనర్ ధనుంజయ తెలిపారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి టౌన్ కన్వీనర్ గా మూడోసారి అవకాశం కల్పించినందుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు, కుందుర్పి మండల ఇన్చార్జ్ ధర్మతేజ కు రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాలు

- వైభవంగా కొనసాగిన ఉత్తరారాధన పూజా కార్యక్రమాలు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో రాఘవేంద్రస్వామి బృందావనం, రాఘవేంద్రస్వామి ఉత్సవమూర్తిను పల్లకీలో కొలువుదీర్చిన దృశ్యం

ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమైన రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం ప్రస్తుత పీఠాధిపతులైన 1008 సుబుధేంద్ర తీర్థి శ్రీపాదుల వారి ఆజ్ఞానుసారం ఉరవకొండ పట్టణంలోని రామ్‌నగర్‌లోగల మంత్రాలయ రాఘవేంద్రస్వామి శాఖా మఠంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ తదియ మంగళవారం 3వ రోజు ఉత్తరారాదన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగాయి. ఉదయం నిర్మల్య విసర్జనము, వేదపారాయణం, అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజ, కనకాభిషేం నిర్వహించారు. మధ్యాన్నం అలంకారము, తులసి అర్చన, హస్తోదకం మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం రజత రథోత్సవం భజన కార్యక్రమాలు, స్వస్తివాచనం, దాసవాణి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధనోత్సవాలు చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి కీర్తిస్తూ భజనలు, గేయాలు ఆలపించారు.

విరబూసిన బ్రహ్మకమలాలు

- పూజలు నిర్వహించిన ఇంటి యజమానులు

రాకెట్లలో ముత్తలూరు అనిత ఇంట్లో విరబూసిన బ్రహ్మకమలాలు, ఉరవకొండలో వార్త రిపోర్టర్ కె.ఆనంద్‌రావు ఇంట్లో విరబూసిన బ్రహ్మ కమలాలు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంతోపాటు రాకెట్ల గ్రామంలోని పలువురి ఇళ్లలో మంగళవారం తెల్లవారుజామున బ్రహ్మ కమలాలు విరబూసాయి. పట్టణంలోని వార్త రిపోర్టర్ కె.ఆనంద్‌రావు ఇంట్లో 2 బ్రహ్మకమలాలు విరబూయగా, రాకెట్ల గ్రామంలోని ముత్తలూరు అనీత ఇంట్లో 5 బ్రహ్మ కమలాలు విరబూసాయి. బ్రహ్మకమలాలు విరమూసిన వెంటనే ఇంటి యజమానులు పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మోక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మోక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని వృక్ష శాస్త్రవేత్తలు చెబుతారు.

పాలవాయి గ్రామంలో విద్యార్థులకు క్రీడా పోటీలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 12 ప్రభాతవార్త

విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఈనెల 15వ తేదీ నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కిప్పింగ్, గన్ని బ్యాగ్, 800 మీటర్ల రన్నింగ్, హై జంప్ క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగల దినోత్సవం సందర్భంగా ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

బెలుగుప్ప, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎన్ఎస్‌గేట్ వైద్యాధికారి డా.కార్తిక్‌కుమార్‌రెడ్డి, డా.ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం, హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినులకు నులిపురుగులు నివారణ కోసం అల్‌బెండజోల్ మాత్రలు మింగించడం, నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమములో బాగంగా హ

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరు సాగించాలి

- ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి - ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ - ఆవిర్భవ దినోత్సవం వేడుకలు - ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి.రమణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతపురం నగరంలో గిల్డాప్ సర్వీస్ స్కూల్ దగ్గర ఉన్న ప్రభుత్వ హాస్టల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రమణ విచ్చేసి జెండా ఆవిష్కరించగా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుళ్లాయి స్వామి మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలి స్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఆగస్టు 12-1936 ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు. యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొ న్నారు.

జండాను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, మంజునాథ్, వంశీ, జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర సహాయ కార్యదర్శి సమీర్, నగర నాయకులు సాయి, మంజు తదితరులు పాల్గొన్నారు.

యువత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం కోసం కృషి చేయాలి

- మై భారత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ అనుబంధ సంస్థ యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మైభారత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ యువ జన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జిఎల్ఎన్ ప్రసాద్, మానసిక వైద్య నిపుణులు డా.గరుగు బాలాజీ, మై భారత్ ప్రోగ్రాం ఇన్చార్జ్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయ మారుతి, ఆన్‌సెట్ మేనేజర్ సి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ..ప్రతి ఒక్క యువత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను తెలుసుకొని ఆ లక్ష్యాలను చేరుకోవడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. దేన్నైనా సాధించగలిగే శక్తి యువతలో ఉంది కావున ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా నిలబెట్టడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వంచే జారీచేసిన ప్రశంసా పత్రాలను అతిథులు చేతుల మీదుగా అం దజేశారు. ఈ కార్యక్రమం లో సభ్యులు వంశీ అంబరీష్, జ్యో తి ప్రసన్న, లీల శ్రీ, కృతిక, మల్లీ శ్వరి ఎస్వీ డిగ్రీ కళాశాల ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు, యువతి యువకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి - యుటిఎఫ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎస్వివి రమణయ్య, వికోటేశ్వరప్ప సంయుక్తంగా ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు అనుబంధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఎస్‌టిఎఫ్ఐ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి ఇప్పటివరకు అనేక ఉద్యమాలలో పాల్గొని, విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేస్తున్నది. అధికారంలో ఏ పార్టీ ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు వి.గోవిం దరాజులు మాట్లాడుతూ.. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ంలో కూటమి ప్రభుత్వం వెంటనే సిఎస్, జిపిఎస్, యుపిఎస్ విధా నాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి అదేవిధంగా ఉపాధ్యాయుల కు ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను అమలయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మహ మ్మద్ జిలాన్, ఈశ్వరయ్య, కె.నాగేంద్ర, గంగాధర, పవన్, గౌస్, రోగప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికై ఉద్యమాలకు సన్నద్ధం కావాలి - ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రమేష్ బాబు అంకన్న, కల్లప్ప

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ ముఖ ద్వార దగ్గర జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు (రిజిస్టర్) రమేష్ బాబు, అంకన్న, కల్లప్ప జండా ఆవిష్కరణ చేశారు. ఎస్కేయూ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బ రాయుడు, సాయి మహేష్, జగదీష్, రాజు, వినోద్, విలియమ్స్, సాయి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూ ముందు జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నులిపురుగులను నులిమేద్దాం...చిన్నారుల ఆరోగ్యాలను కాపాడుదాం

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ - ఆదర్శ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పామిడి ఆగస్టు 12: ప్రభాతవార్త

నులిపురుగులను నులిమేద్దాం.. చిన్నారుల ఆరోగ్యాలను కాపాడుదామని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టణ శివారు ప్రాంతంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది ద్వార ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. ఈసందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభు త్వం అందరికీ వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిఏడాది రెండు విడతలుగా నిర్వహించబడే ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలల్లో ఒకటి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అంటూ 1 నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో అం తర్గత నలిపురుగుల కారణం గా కలిగే పోషక లోపాలు, రక్తహీనత, అభ్యా సంలో వెనుకతనం, బలహీనతను నివారించి వారి ఆరోగ్యాన్ని మెరుగు పర చటమే కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. నులిపురుగుల నిర్మూలన కార ణంగా చిన్నారుల్లో రక్తహీనతను నివారించి పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుంది తెలియజేశారు. డీ వార్మింగ్ మాత్రలను వేయించి చిన్నారుల ఎదు గుదలకు తోడ్పాటును అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. నులి పురుగుల సంక్రమనను తగ్గించటానికి గోళ్ళను చిన్నవిగా చేసుకుని శుభ్రంగా ఉంచుకోవ టం, శుభ్రమైన నీటిని సేవించటం, ఆహారాన్ని కప్పి ఉంచటం, పళ్ళను, కూరగాయలను శుభ్ర మైన నీటిలో కడగటం, పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకుంటూ బయట సంచరి ంచేటప్పుడు బూట్లు చెప్పులు ధరించటం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా మరుగుదొడ్డిని ఉపయోగించటం, ఎదైనా తిన్న తరువాత మరుగు దొడ్డిని వాడిన చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవటం వంటి సూత్రాలను పాటించాలని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతిఒక్కరూ పరి శుభ్రతను పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడు కోవాల్సి న అవసరం ఎంతన వుందన్నారు. ఈకార్యక్ర మంలో సీహెచ్ ఓ తులసమ్మ, సూపర్వైజర్ శ్రీరాం రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ, ఎంఎల్ ఎచ్ పి ప్రేమ, ఏఎన్ఎంలు ఉమాదేవి, నాగమునేశ్వరి, ఆశా కార్యకర్తలు, అధ్యాపక సిబ్బం ది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న డాక్టర్ సుధాకర్

డిమాండ్లను పరిష్కరించాలంటూ వివిధ కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు ఎయిడెడ్ అధ్యాపకుల విలీనంకు సంబంధించిన ఎంఎస్ జీఓ నెం.42 రద్దు, అధ్యాపకుల నామీకరణ హోదాలో మార్పు, అధ్యాపకుల బదిలీలు 2025 తదితర అంశాలపై 18.08. 2025న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అనంతపురం ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఇందులో భాగంగా మన జిల్లాలలో (ఎటిపి, ఎస్ఎస్ఎస్) పని చేస్తున్న అధ్యాపకులందరూ 07. 08.2025 నుండి 14.08.2026 వరకు నల్ల రిబ్బను ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడానికి పిలుపుని చ్చినట్లు తెలిపారు. అందులో భాగంగానే మం గళవారం సైతం నల్ల బ్యాడ్జీలు ధరించి కళాశాల ఆవరణలో నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

కూడేరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా

కూడేరు,

ఆగస్టు 12 ప్రభాతవార్త

హర్ ఘర్ తిరంగ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని ఎంపీడీ వో ఆవర ణంలో ఉన్నటువంటి రెండవ సచివాలయం నందు గతంలో ఏర్పాటు చేసిన టువంటి శిలాఫలకం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణను కూడేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ చేతల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి హర్ ఘర్ తిరంగా సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏవో కేశవ, ఏపీవో పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్, పంచాయతి సెక్రటరీ రమాదేవి, టీడీపీ మండల సీనియర్ నాయకులు జయప్ర కాశ్ గౌడ్ , బొమ్మయ్య, భీమా, నారాయణస్వామి, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేత

ఆత్మకూరు ఆగష్టు 12 ప్రభాతవార్త

మండలంలోని అంగన్వాడి,పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు.మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన నులిపురుగు నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సబినా సుల్తాన పాల్గొని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 47 అంగన్వాడీ సెంటర్లు,37 ప్రభుత్వ పాఠశాలలు ,2 కళాశాలలు,6 ప్రవేట్ పాఠశాలల్లో 6649 మంది విద్యార్థులు ఉన్నారని,అందుల్లో 6549 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శామీంతారా,సూపర్‌వైజర్ వెంకట రత్నమ్మ,ఎంఎల్‌హెచ్‌పి ప్రీతి,సిబ్బంది నల్లక్క,కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మందులు వేస్తున్న ప్రభుత్వ వైద్యులు సబినా సుల్తానా

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల - వృద్ధపౌరుల సహాయ కార్పోరేషన్ చైర్మన్‌గా గడుపూడి నారాయణస్వామి

ఆత్మకూరు ఆగష్టు 12 ప్రభాతవార్త

ఆం ధ్రప్రదేశ్ వికలాంగుల, వృద్ధపౌరుల సహాయ కార్పోరేషన్ చైర్మ న్‌గా మండల పరిధి లోని వడ్డిపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు గడుపూడి నారాయణ స్వామి ఎంపిక చేయడం జరిగింది.వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైనా గడుపూటి నారాయణస్వామిని మండల తెదేపా నాయకులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,సురేష్ చౌదరి,సింగంపల్లి రామకృష్ణ కలిసి శాలువ,పూలహారాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియపరిచారు.

వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన నారాయణస్వామికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న శశాంక్ చౌదరి,నాయకులు

నాయీబ్రాహ్మణుల సంక్షేమం సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

- ఏపి నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ

శింగనమల, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద బెంగుళూరు హెయిర్ సెలూన్ షాపులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన నాయీబ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచుతూ జీవో విడుదల చేయడంపై సీఎం చంద్రబాబునాయుడుకి, ఐటి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు, బిసి సంక్షేమశాఖ మంత్రి సవితకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరి-2 సర్వీసుకింద 40,808 కింద సెలూన్‌షాపులు గుర్తింపు పొం దాయని, ఈ షాపులన్నిం టికీ నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం పార్లమెం ట్ బిసి సెల్ అధికార ప్రతినిధి ఎం.మల్లికార్జున, నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ పార్లమెంట్ సభ్యులు ఎం.వెంకటప్ప, నరసింహులు, మునికుమార్, ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, అనిల్‌కు మార్ యాదవ్, కాయల సురేష్ యాదవ్, జడేజా, శంకర్‌నారాయణ, రేషన్‌డీలర్లు మసూద్‌వలి, శివ, మునీంద్ర, శంకర్‌గౌడ్, నన్నేసాబ్, తలారి నరేష్, నీలకంఠ, ఈశ్వరయ్య, నారాయణస్వామి, రంగనాయకులు బాలక్రిష్ణరాజు, గురు, రామసుబ్బన్న, మునిరాజు, పిల్లూసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

శింగనమలలో హర్‌ఘర్ తిరంగ అభియాన్

శింగనమల,

ఆగస్టు 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి ఆధ్వర్యంలో యువత విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేతబట్టుకుని హర్‌ఘర్ తిరంగ అభియాన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. హర్‌ఘర్ తిరంగ అభియాన్ ప్రజలను దేశ భక్తిని దేశం పట్ల ప్రేమను పెంపొంది స్తుందని జాతీయ జెండాలోని మూడు రంగులు కాశాయం, తెలుపు, ఆకు పచ్చ త్యాగం శాంతి శ్రేయస్సుకు చిహ్నాలు అన్నారు. జాతీయ పండుగలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు, ప్రతి ఒక్కరు తమ ఇంటి పండుగలకు మించి ఆనందం, ఉత్సాహంతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

- తరిమెల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్

శింగనమల,

ఆగస్టు 12 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఆల్‌బెండజోల్ 400 ఎంజి మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత పంపిణీ చేసినట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పోషకాహార ప్రాధాన్యత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటిరోజు మంగళవారం 92 శాతం మాత్రలు పంపిణీ చేసినట్లు హాజరు కాని వారికి అనారోగ్యంతో ఉన్నవారికి ఈ నెల 20వ తేది ఆల్‌బెండజోల్ మాత్ర వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్విని, ఎంఎఈఓ-2 శివ ప్రసాద్, సిహెచ్ఓ గంగాధర్, పిహెచ్ఎన్ లలిత, సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు హెల్త్‌ప్రొవైడర్స్, ఉపాధ్యా యులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శంకర్ నాయక్

కూడేరు, కరట్లపల్లిపాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

కూడేరు, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని మంగళవారం నులిపురుగులు దినోత్సవము, సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో జడ్పీహెచ్ ఎస్ స్కూల్, నందు ఆల్బెండజోలు విద్యార్థులకు మాత్రలు వేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లలితమ్మ, అదేవిదంగా యంపిపి స్కూల్ కరుట్లపల్లి నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారిణి యస్.ఉషారాణి పాఠశాల విద్యార్థులకు నులిపురుగలు నివారణ మాత్రలు ఆల్‌బెండజోలు వేశారు. కూడేరు మండలంలో 2 నుండి 19 సంవత్సరాల పిల్లలు దాదాపు 8100 మంది పిల్లలు వున్నారు. వారిలో 7950 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మందులు ఆల్‌బెండజోలు మాత్రలు మండల వ్యాప్తంగా అన్నీ ఆంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలకు కేజీబివి పాఠశాల కాలేజీలో వేయడం జరిగినది. దాదాపు 98 శాతం, మండలం మొత్తం వేయడం జరిగిందని మండల వైద్యాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల హెడ్మాస్టర్లు టీచర్స్, అంగనివాడి వర్కర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మందులు వేస్తున్న సర్పంచ్ లలితమ్మ

రైతుల బంగారు రుణాలుకు వడ్డితో రెన్యువల్ చేయాలని రైతు సంఘం ధర్నా

బ్యాంక్ వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు,రైతులు

ఆత్మకూరు, ఆగష్టు 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద రైతుల బంగారు రుణాలు వడ్డీ మాత్రమే కట్టించుకొని రుణాలును రెన్యువల్ చేయాలని కోరుతూ మంగళవారం ఎపి రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖ ర్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు బి,హెచ్ రాయుడు,సిపియం మం డల కార్యదర్శి శివశంకర్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెట్టుబడి ఖర్చులకు తమ వద్ద ఉన్న కొద్దిపాటి బంగారాన్ని బ్యాంక్‌లో తాకట్టుపెట్టి రుణాలు పొంది కష్టపడి పంటలు పండిస్తున్న కష్టానికి తగిన ప్రతిఫలం రాకపోగా మరింత అప్పుల్లో రైతన్నలు పడుతున్నా రని,అప్పులు ఎక్కువై రైతన్నకు ఆత్మహత్యలే మిగులుతున్నాయన్నారు.సరిగా పంటలు లేక,పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక ఆర్థిక ఇబ్బందుల్లో రైతాంగం ఉందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ కరువు మండలాలు ప్రకటించి పంట నష్టపరిహారం, ఇన్సూ రెన్స్ ప్రకటించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో కరువు దృష్యా బంగారు రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులను కోరారు.బ్యాంక్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం జరిగింది.బ్యాంక్ మేనేజర్ వడ్డీ కట్టించుకొని రుణాలు రెన్యువల్ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతు సంఘం నాయకులు,రైతులు ధర్నా విరమణ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల కార్యదర్శి సోముశేఖర్,రైతు సంఘం మండల నాయకులు రాము,జయమ్మ,సువర్ణమ్మ, వెంకటమ్మ,దేవయ్య,చెన్నయ్య, నారాయణరెడ్డి, వెంకటేసునాయక్, వరలక్ష్మి,అక్కులన్న,గోపాల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని సబ్సిడీ రుణాల ప్రక్రియ...!

(మొదటి పేజీ తరువాయి) సర్వర్ పనిచేయడం లేదు. దీంతో దరఖాస్తు గడువు పొడిగిస్తామని అధికారులు చెప్పారు. కానీ ఎలాంటి స్పష్టత రాలేదు. దీంతో అప్పటి నుండి ఆ ప్రక్రియ కూడా ముందుకు సాగకుండి అక్కడికే ఆగిపోయింది. అంతే కాకుండా మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు స్వీకరణకు ఎలాంటి ఆఖరి గడువు ఇవ్వలేదు. దీనిని బట్టి చూస్తే ఆ ప్రక్రియ ముందుకు వెళ్లేపరిస్థితి కనిపించడం లేదు. ఇలా మూడు కార్పొరే షన్లలో సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమకు ఇంకెప్పుడు సబ్సిడీ రుణాలు వస్తాయోనని స్పష్టతలేక అయోమయడా నికి గురవుతున్నారు. ఆఖరికి దరఖాస్తు దారులు ఆయా కార్పొరేషన్ల కార్యాల యానికి వెళ్లి అధికారులను అడిగితే స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా అదిగో...ఇదిగో అంటూ దాటవేస్తున్నారని దరఖాస్తు దారులు వాపోతున్నారు. తమకు సబ్సిడీ రుణాలు మంజూరు అయితే తమ సొంత కాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకోవచ్చు అనే ధీమాతో ఎస్సీ,బీసీ, మైనార్టీ ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. కానీ ఆ ప్రక్రియ నెలలు తరబడి ముందుకు సాగకపోవడంతో

04ATP12_04ATP12.qxd 12-08-2025 PM 10:42 Page 1

రామ్ నగర్, నాయక్ నగర్లలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించండి

ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి - వాహనదారులు, ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని కోరిన దగ్గుపాటి - సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి సోమన్న - కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 12 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని రామ్ నగర్, నాయక్ నగర్ లోని రైల్వే లైన్ క్రాస్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆయన రైల్వే మంత్రి సోమన్నను ఎంపీ అంబికా, సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి కలిశారు. ఈ సందర్భంగా రామ్ నగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. రామ్ నగర్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన ప్పటికీ.. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందన్నారు. సమీప కాలనీల ప్రజలు వెళ్లాలన్నా బ్రిడ్జి చుట్టి రావాల్సి వస్తోందని.. దీని వలన అదనంగా ట్రాఫిక్ సమస్య వస్తోందన్నారు.

ప్రభుత్వాసుపత్రితో పాటు రామ్‌నగర్, మారుతీ నగర్, అరవింద్ నగర్, కొవ్వూరు నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లి వాహనదా రులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే.. ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజల ఇబ్బందులు కూడా తీరుతా యన్నారు. అలాగే నాయక్ నగర్ రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ఎలాంటి బ్రిడ్జి సౌకర్యం లేదన్నారు. ఇక్కడ ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉండ టం వలన.. గేటు పడిన ప్రతిసారి పెద్ద సంఖ్యలో వాహ నాలు నిలిచి పోతున్నాయన్నారు. దీని వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నా రన్నారు. అందుకే ఈ రెండు అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి అమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. అన్ని అంశా లు రైల్వే అధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కూడా ఎమ్మెల్యే దగ్గు పాటి కలిశారు. తదితర ఎమ్మెల్యేలతో కలిసి జిల్లాలో పరిశ్ర మల స్థాపనకు సంబంధించి చర్చించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రాం తాలకు అత్యంత అనువుగా రవాణా మార్గం ఉందని... ఇక్కడ పరిశ్ర మల స్థాపనకు భూములు కూడా ఎక్కువగా ఉన్నాయని వివరించారు. దీనిపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి కుమార స్వామి హామీ ఇచ్చారు.

రైల్వే మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

రాయదుర్గం పట్టణంలో బాక్స్ టైప్ స్థానంలో స్థంబాల రైల్వే బ్రిడ్జిలు నిర్మించండి

కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు శాసనసభ్యులు కాలవ విజ్ఞప్తి.

రాయదుర్గం ఆగస్టు 12 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణ ప్రజల్లో భావోద్వేగ విభేదాలు ఏర్పడకుండా బాక్స్ టైప్ స్థానంలో స్థంబాల నిర్మాణంతో రైల్వే బ్రిడ్జిలు పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఆయన మంగళవారం మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. రాయదుర్గం అనంతపురం, రాయదుర్గం కనేకల్ రోడ్ మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు రైల్వే బ్రిడ్జిల అంశాన్ని మంత్రికి క్షుణ్ణ ంగా వివరించారు. రాయదుర్గం పట్టణంగా మారినప్పటికీ, ఇక్కడి ప్రజల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే అనురాగం, సానుభూతి ఇంకా వుందని తెలి యచేశారు. బాక్స్ టైప్ నిర్మాణంతో రైల్వే బ్రిడ్జిలు నిర్మించడం వల్ల ఇప్పటి వరకు ఐక్యంగా ఉన్న ప్రజలు భావోద్వేగంగా రెండు వేర్వేరు భాగాలుగా విడిపోయే పరిస్థితి ఏర్పడుతుందని వెల్లడించారు. ఇది అనవసరమైన కలహాలకు దారితీసే అవకాశం వుందని, అంతేగాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాయదుర్గ పట్టణ అభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని వివరించారు. ఈ ప్రాంతంలో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియచే శారు. భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థంబాలతో రైల్వే బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. దీనివల్ల సర్వీస్ రోడ్ల కోసం భూ సేకరణను కూడా సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చని మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో కాలవ విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో అనంతపురం, హిందూ పురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఉన్నారు.

కేంద్ర రైల్వే శాఖ మంత్రి కలిసిన కాల్వ శ్రీనివాసులు

మున్సిపాలిటీ కి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

- మల్టిపుల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదన చర్యలు - జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్

కదిరి, ఆగస్టు 12 ప్రభాతవార్త

మున్సిపాలిటీ కి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కదిరి మున్సిపల్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కదిరి పట్టణము నందు గల పాత మునిసిపల్ కార్యాలయ భవనమును, హిందూపురం రోడ్డు నందు గల పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనము శిథిలావస్థ దశలో ఉన్నందున వాటిని పడగొట్టి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించుటకు, హిందూపురం రోడ్డు నందు శిథిలావస్థ దశలో ఉన్న పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనమును పడగొట్టి మల్టి లెవల్ పార్కింగ్ నిర్మిం చుటకు గాను సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ ఛైర్పర్సన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, కదిరి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌లు, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ నరసింహ మూర్తి తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్పర్సన్, అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కలెక్టర్‌కు పూల బొకేను అందిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్

బంగారు కుటుంబాల దత్తతకు కు ఎవ్వరి బలవంతం చేయకండి

స్వచ్ఛంధంగా వచ్చే వాళ్లే మార్గదర్శులు 15 రోజులకు ఒక్కసారి ఓవర్ హెడ్ ట్యాంక్ లు పరిశుభ్రం చేయాలి - తల్లికి వందనం పడని వారికి ఈ కె వై సి చేయించాలి.ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 12 ప్రభాతవార్త

బంగారు కుటుంబాలు దత్తకు సంబంధించి ఎవరిని బలవంతం చేయ వద్దని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ క్యాంపు ఆఫీసు నుండి ఉపాధి హామీ పథకం, పి4 సర్వే,పంచాయతీ, మున్సిపల్ సెక్టార్, గ్రామ / వార్డు సచివాలయ ద్వారా చెప్పటుతున్న వివిధ అంశాలపై ,డ్వామా పి డి, డిపిఓ,నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, యం పి డి ఓ లు,ఏ పిడి లు,ఏపియంలుతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈసందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు దత్తకు సంబంధించి ఎవరిని బలవంతం చేయవద్దని, స్వచ్ఛంధంగా వచ్చిచే వాళ్లే మార్గదర్శులు వచ్చే వారిని సంప్రదించాలన్నారు. బంగారు కుటుంబాలకు సంబంధించి సర్వే పూర్తి చేయాలని, సర్వే పూర్తి అయిన గ్రామాలలో బంగారు కుటుంబాలు మార్గదర్శులు పెండింగ్ లేకుం డా చర్యలు తీసుకోవాలని, బంగారు కుటుంబాలు పెంచడానికి నియో జకవర్గాల కేంద్రాలలో ఉన్న యం పి డి ఓ లు,స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పి ఆర్ 1 ఆప్ ద్వారా ప్రతి రోజు 4 అంశాలకు సంబంధించి రిపోర్టులు అప్ లోడు చేయాలన్నారు.ప్రతి రోజు ఇంటింటి నుండి వందశాతం చెత్త సేకరించాలని దీని పై పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి 15 రోజులకు ఒక్కసారి తప్పని సరిగా ఓవర్ హెడ్ టాంక్స్ ను క్లినింగ్ చేసి క్లోరినేషన్ చేయాలని,పైపులు లీకేజీ లేకుండా చూడాలని, వర్షాల వల్ల దోమలు అభివృద్ధి చెంద కుండా నివారణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ కె వై సి చేయించుకోపోవడంతో కొందరికి తల్లికివందనం రాలేదని,అలాంటి వారిని గుర్తించి ఈ కె వై సి వెంటనే పూర్తి చేయించి వారికి తల్లి కి వందనం డబ్బులు తల్లుల ఖాతాకు జమ అయేలా చూడాల న్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టే సోక్ ఫిట్స్, కమ్యూనిటీ సోక్ ఫిట్స్ గుర్తించిన పనులు పెండింగ్ లేకుండా లక్ష్యా లను నిర్దేశించిన సమయాన్ని కల్లా పూర్తి చేయలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ క్యాంపు ఆఫీసు నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో డిపిఓ,డ్వామా పి డి,తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్

మడకశిరలో డిఫెన్స్ పరిశ్రమకు త్వరగా శంకుస్థాపన చేయండి - ఎమ్మెల్యే రాజు

మడకశిరలో మరిన్ని భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

మడకశిర టౌన్ ఆగస్టు 12 ప్రభాతవార్త.

మడకశిర నియోజకవర్గానికి శాంక్షన్ చేసిన డిఫెన్స్ పరిశ్రమకు వీలైనంత త్వరగా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర భారీ ఉక్కు, పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమార్ స్వామిని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి కుమారస్వామిని ఎం.ఎస్.రాజులతో పాటు అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర బాబు గారు, దగ్గుబాటి వెంకటప్రసాద్ కలిశారు. బెంగళూరు విమానాశ్ర యానికి కేవలం 2గంటల ప్రయాణం దూరం లోనే మడకశిర నియోజకవర్గం ఉందని కేంద్రమంత్రికి ఎం.ఎస్.రాజు వివరించారు. భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు మడకశిర నియోజకవర్గం, ఆగళి మండలంలో అనువైన భూములు పెద్దమొత్తంలో ఉన్నాయని, వాటిలో మరిన్ని పరిశ్రమలు నెలకొ ల్పేందుకు అవసరమైన చొరవ తీసుకోవాలని కోరారు.

మడకశిర నియోజ కవర్గానికి అందు బాటులో అంతర్జాతీయ విమానాశ్రయం, 4వే రోడ్ లైన్లు ఉన్నాయని తెలి పారు. డిఫెన్స్ పరిశ్రమను త్వరగా ప్రారంభిస్తే నియోజక వర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. త్వరలోనే డిఫెన్స్ పరిశ్రమకు శంకు స్థాపన చేసేందుకు అవసరమైన చర్యలు తీసు కుంటామని ఎం.ఎస్. రాజు కేంద్రమంత్రి కుమారస్వామి లకు తెలియజేశారు.

పోలింగ్ పేరిట ప్రజాస్వామ్యాన్ని కూనీ చేశారు

- అణిగిపోయిన ఫ్యాక్షన్‌కు కూటమి నేతలు ఆద్యం పోశారు - మాజీ మంత్రి శైలజానాథ్ విమర్శ

అనంతపురం సిటీ, ఆగస్టు 12 ప్రభాతవార్త

కడప జిల్లాలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో పోలింగ్ పేరిట ప్రజాస్వామ్యాన్ని కూనీ చేశారని, మాజీ మంత్రి శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడు తూ.. ఎన్నికల కమిషన్ పోలింగ్ బూత్‌లను మార్చడం వల్ల ప్రజలు ఓట్లు వేయలేని పరిస్థితిని కల్పించారన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మాకు చాలా పాటాలు నేర్పించిందన్నారు. మీరు నేర్పిం చిన పాటాలు మేము నేర్చుకోకూడదు అనుకున్నాము కానీ మీరు నేర్చుకో కుండా వదిలేలా లేరని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని టిడిపి ఏం చేయాలనుకుంటోందని ఆయన ప్రశ్నించారు. జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి వ్యవహరించిన తీరుతో భవిష్యత్తు పట్ల ప్రజాస్వామ్య వాదులంతా భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో టిడిపి వ్యవహరించిన తీరుపై ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్య ఆసనం జరుగుతున్నా పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పచ్చడ్రస్ వేసుకోకుండా కొందరు పోలీసులు పని చేశారని మీ విధుల పట్ల మీకు జుగుప్సా కలగడం లేదా అని, ఈ ఎన్నికతో ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. చట్టం అపహాస్యం అవుతోందని, ప్రజాస్వామ్యం దహనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఓటు వేస్తారన్న వారిని పోలింగ్ బూత్‌కు కూడా వెళ్లనీయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికే అనుమానస్పదంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల కమిషన్ స్వతంత్ర్యంగా వ్యవహరించాల్సిందిపోయి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించిన తీరు సరికాద న్నారు. టిడిపి నేతలు ఆగిపో యిన ఫ్యాక్షన్‌కు ఆజ్యం పోస్తున్నారని వచ్చే కాలం జగన్‌దేనని గుర్తించుకోవాలని ఆయన హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌పై అనేక అరోపణలు విస్తున్నా ఇక్కడ ఉన్న ఎన్నికల కమిషన్ వాటిని నివారించాల్సిందిపోయి అవి నిజమే అన్నరీతిలో వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసిపి శ్రేణులపై చేసిన దాడులు పోలీసులకు ఎన్నికల కమిషన్‌కు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కడప జిల్లా జడ్పిటిసి ఎన్నికలను రద్దు చేసి రీ పోలింగ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిపై సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఫైర్

- గవర్నర్ పదవి ఆశతో రాహుల్‌పై ఆరోపణలు చేస్తున్నావా..కిరణ్

- మీరు సీఎం ఎలా అయింది మీకు నాకు తెలుసు

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిపై రాష్ట్ర మాజీ మంత్రి సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. కిరన్‌కుమార్‌రెడ్డిపై శ్లైర్లు వేశారు. ఒక వీడియోద్వారా రఘువీరారెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు సందించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవని మాలాంటివారిని తన పక్కన పెట్టుకోవాలని కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపణలు చేయడాన్ని రఘువీరారెడ్డి తప్పుబట్టారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని సీఎం స్థానంలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గమనించాలన్నారు. మీ తెలివి తేటలతో పార్టీని వదిలేసి మరో పార్టీకి వెళ్లారని మీరు సీఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసని, ఇప్పుడు ఏదో పదవి కోసం ఇంత కక్కృత్తి పడాలా కిరణ్ అంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శిస్తే ఏదో చిన్న రాష్ట్రానికి గవర్నర్ పదవి వస్తుందని ఆశతో ఉన్నట్లు ఉన్నావని ఆయన ఆరోపించారు. మీకు అన్నం పెట్టిన చేతిని నరికి వేయడం అనేది ముమ్మాటికి తప్పు కిరణ్‌కుమార్‌రెడ్డి అంటూ ఆయన ధ్వజమెత్తారు. పదవులు వస్తాయి పోతాయి, కాని గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నది ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నిస్తుంటే మీకేమిటి నొప్పి అని అడుగుతున్నానంటూ మాజీ మంత్రి రఘువీ రారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫైటర్ అని అతను పదవుల కోసం ఆరాటపడటం లేదని, ఎన్నో త్యాగాలకు వారి కుటుంబం సిద్ధపడిందని ఆయన గుర్తు చేశారు.

మాజీ మంత్రి రఘువీరారెడ్డి

బియ్యం మిల్లు జప్తు - ఒక లారీ, బొలెరోతో కలిపి 304 టన్నుల బియ్యం స్వాధీనం

ః పది లారీల ద్వారా గుంతకల్లు గిడ్డంగికి తరలింపు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 12, ప్రభాతవార్తః పెద్ద ఎత్తున చౌక బియ్యం నిలువతో జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించిన యాడికిలోని బియ్యం మిల్లును అధికారులు మంగళవారం జప్తు చేశారు. ఆదివారం తెల్లవారు జామున నుంచి మంగళ వారం రాత్రి వరకు మూడు రోజుల పాటు లెక్కింపు, తరలింపులో తలమున కలైన అధికారులు బియ్యం మొత్తం పరిమాణం 304 టన్నులని ప్రాథమికంగా తేల్చారు. పది లారీల ద్వారా వీటిని గుంతకల్లులోని గిడ్డంగికి తరలించారు. వీటిలో కొంత పరిమాణం అశ్వర్థంలో వేలం ద్వారా మిల్లు యజమాని బాలు దక్కించు కున్నట్లు అధికా రులు చర్చించుకోవడం కనిపించింది. మహాజరు పూర్తయిన తర్వాత ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపా రు. పోలీసుల పహా రా మధ్య బియ్యం తరలింపు, లెక్కింపు పూర్తి చేయడం గమనార్హం. పూర్తి స్థాయిలో బియ్యం తరలించిన తర్వాత చౌక బియ్యాన్ని సన్న బియ్యంగా మారుస్తున్న ఈ బియ్యం మిల్లును అధికారులు మంగళ వారం రాత్రి జప్తు చేశారు. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్థానిక అధికారులు తెలిపారు.

ఇంత పెద్ద ఎత్తున చౌక బియ్యం దందా సాగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టని ఇద్దరు మండల స్థాయి అధికారులపై ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. పౌర సరఫరా పక్కదారి పట్టడం, చట్ట వ్యతిరేక పనులపై చోద్యం చూడటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సంబంధిత శాఖల అధికారులపై విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయునున్నారని సమాచారం. ఆ విచారణ నివేదికను అనుసరించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు, అవినీతిలో నీకింత నాకింత అనే రీతిలో రాసుకు పూసుకు తిరిగే ఆ ఇద్దరు అధికారులపై వేటు పడనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం వీరిద్ద రిలో ఒకరు బదిలీ కోసం, మరొకరు పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నట్లు చర్చసాగుతోంది.

లారీలో బియ్యం సంచులు నింపుతున్న కూలీలు

బియ్యం తరలింపునకు పహారా కాస్తున్న పోలీసులు

బియ్యం మిల్లును జప్తు చేస్తున్న అధికారులు

ఃఇద్దరు అధికారులపై విచారణ..?

తక్షణమే కళాశాలను పక్కా భవనంలోకి తరలించాలి

- గిరిజన ప్రతిభ కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే.

కదిరి , ఆగస్టు 12 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలలోని హిందూపురం రోడ్డు గట్లు సమీపంలో ఉన్న గిరిజన ప్రతిభ కళాశాలను తనకల్లులో ఉన్న పక్కా భవనంలోకి వెంటనే తరలించాలని స్థానిక ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ఉన్నత అధికారులకు ఆదేశించారు. మంగళ వారం గిరిజన ప్రతిభ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భముగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. గిరిజన మహిళా విదా ర్థునులు అసౌకర్యాల మధ్య విద్యను అభ్యసిస్తున్నా రని చెప్పారు. ఉపాధ్యా యుల సౌకర్యం కోసం ఇక్కడ అద్దెకి తీసుకొని కళాశాలలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తనకల్లు వద్ద పక్కా భవనం ఉందని అక్కడికి కళాశాల తరలించాలని ఉన్నత అధికా రులకు ఫోన్ ద్వారా తెలిపారు. అద్దభవంలో నిర్వహించడంపై ఆగ్రహం చెందిన ఎమ్మెల్యే వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని విధులకు హాజరు కాకుండా విద్యా ర్థుల జీవితాలతో ఉపాధ్యాయులు చెలగాటమా డుతున్నారని వారిపై తక్షణ మే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లారు. తనక ల్లు మండలం నుంచే విధులు నిర్వహించే విధంగా కళాశాలను తరలించాల న్నారు. అక్కడ సౌకర్యాలు సైతం తాను పరిశీలించి విద్యార్థునులకు అన్ని విధాలుగా సౌకర్యం కల్పిస్తానని చెప్పారు. విద్యార్థు నులకు నాణ్యమైన విద్య ను అందించి వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుంటే కొందరు స్వార్థం కోసం అసౌకర్యాల మధ్య విద్యను విద్యార్థునులు అభ్యసిస్తున్నారని వారి భవి ష్యత్తుకు ఆటంకం కలు గుతుందని వెంటనే పక్కా భవనంలోకి తరలించి నాణ్యమైన విద్య అందించి పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. వా రం రోజుల్లో ఇక్కడి నుండి తనకల్లుకు కళాశాలను తరలించాలని లేదంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని అధికారులకు హెచ్చరించారు.

ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

ప్రపంచ వ్యాప్తంగా జై జగన్ గళం..ప్రవాస నేతల పరిచయం

- వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 12 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్. జగన మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రవాసాంధ్ర నేతలను వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని సంకల్ప బద్ధంగా పని చేస్తామని, ప్రపంచ వ్యాప్తంగా పార్టీ కార్యకలా పాలను మరింత వేగవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తమను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సమన్వయం చేసినందుకు ప్రవా సాంధ్ర నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెదర్లాం డ్స్ నుంచి కార్తిక్ యల్లాప్రగడ, యుకె నుంచి నరేష్ అనుమోలు, వెంకిరెడ్డి, మలిరెడ్డిశ్రీవల్లి, నజీర్‌ఖాన్, ఆస్ట్రేలియా నుంచి చంద్రశేఖర్‌రెడ్డి, యుఎస్ఎ చికాగో నుంచి శంకర్‌రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఎలియాస్, కువైట్ నుంచి మహేశ్వ ర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాసాంధ్రులు

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రవాసాంధ్రులను పరిచయం చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

రైల్వే మంత్రి దృష్టికి రాప్తాడు, ధర్మవరం రైల్వే సమస్యలు

ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్న ఇంటికి జిల్లా టీడీపీ నాయకులతో కలసి వెళ్లిన పరిటాల సునీత, శ్రీరామ్ - రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలు నివారించాలన్న శ్రీరామ్ - తిరుపతి రైలును రామగిరి మీదుగా వచ్చేలా చూడాలని కోరిన పరిటాల సునీత - పలువురు ఎంపీలతో ఆత్మీయ కలయిక, విజ్ఞప్తులపై సానుకూల స్పందన - ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్ ను సందర్శించిన సునీత, శ్రీరామ్, సిద్ధార్థ

రాప్తాడు, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్